వరద బాధితులకు 'శ్రీచైతన్య' చేయూత

చెక్కు ఇస్తున్న తుమ్మల యుగంధర్, 'శ్రీచైతన్య' యాజమాన్యం

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 22: నగరంలోని వరద బాధిత అధ్యాపకులు, విద్యార్థుల కుటుంబాలకు శ్రీచైతన్య విద్యాసంస్థల యాజమాన్యం చేయూత అందించింది. నగరంలోని శ్రీచైతన్య ఒలంపియాడ్ స్కూల్‌లో 300మంది విద్యార్థులు, 70 మంది అధ్యాపకుల కుటుంబాలకు కలిపి సుమారు రూ.10లక్షల విలువైన చెక్కులను, పుస్తకాలను 'శ్రీచైతన్య' తరపున కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ అందించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఒకటి రెండు రోజుల్లో కలిసి, సీఎం రిలీఫ్ పండ్‌కు రూ.25లక్షల చెక్కు ఇవ్వనున్నట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ప్రకటించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, అకడమిక్ డైరెక్టర్ సాయిగీతిక, నిర్మల్ హృదయ్ విద్యాసంస్థల చైర్మన్ వంగా సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'గ్రానైట్' ఎన్నికల్లో పోటాపోటీ

అధ్యక్ష పదవి బరిలో వేముల, పాటిబండ్ల

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 22: ది ఖమ్మం గ్రానైట్, స్లాబ్ ఫ్యాక్టరీస్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 28న జరగనున్నాయి. అసోసియేషన్‌లో మొత్తం 444 మంది సభ్యులు ఉన్నారు. ఈ దఫా ఎన్నికలను ఏకగ్రీవం చేసేందుకు కొందరు నాయకులు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలించలేదు. ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితి ఉంది. అధ్యక్ష పదవికి వేముల రవికుమార్, పాటిబండ్ల యుగంధర్ పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారి శ్రీనివాసరావు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్-1గా కొనకంచి శ్యాంప్రసాద్, వైస్ ప్రెసిడెంట్-2గా తమ్మినేని సాగర్, జాయింట్ సెక్రటరీగా చావా రామ్మూర్తి, ఈసీ-2,3,5 గా ఎం.అనిల్‌కుమార్, బి.లాలాప్రతాప్, బి.రాజగోపాల్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వివరించారు. అధ్యక్ష పదవికి వేముల రవికుమార్, పాటిబండ్ల యుగంధర్, కార్యదర్శి పదవికి కమర్తపు గోపాల్‌రావు, మంకెన శేఖర్, సంయుక్త కార్యదర్శి పదవికి ఖాజామోయినుద్దీన్, షేక్ రియాజ్, కోశాధికారి పదవికి ఆకుల నాగేశ్వరరావు, ఎం పరమేశ్వరరెడ్డి, ఈసీ మెంబర్ పదవికి డి.స్వేధన్, కె.వెంకటేష్, చెరుకూరి పూర్ణచంద్రరావు, పి.రవికుమార్ పోటీలో ఉన్నారని వివరించారు. ఈ నెల 28న నగరంలోని హరిత గార్డెన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. గత ఎన్నికల్లో అధ్యక్ష పదవిని వేముల ఆశించారు. వచ్చే ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని ఆనాడు అసోసియేషన్ పెద్దలు ఆయనకు హామీ ఇచ్చారు. దీంతో ఆయన ఆనాడు బరిలో నుంచి తప్పుకున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.

వరద బాధితులకు సరుకులు పంపిణీ

సరుకులు పంపిణీ చేస్తున్న సాదు రమేశ్ రెడ్డి

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 22: వరద బాధితులను ఆదుకునేందుకు నగరంలోని రామకృష్ణ విద్యాలయం 1990 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ముందుకొచ్చారు. వెంకటేశ్వరనగర్, బొక్కలగడ్డ, కరుణగిరి, ధంసలాపురం కాలనీలకు చెందిన వరద బాధితులకు స్థానిక వెంకటగిరి పై ఓవర్ వద్ద ఆదివారం నిత్యావసర సరుకులను పూర్వ విద్యార్థి, కాంగ్రెస్ నాయకుడు సాదు రమేశ్‌రెడ్డి పంపిణీ చేశారు. జ్ఞాన రవికుమార్, రవీందర్, ప్రభాకర్, రాంబాబు, శ్రీనివాస్, వెంకట్, వీరప్రకాశ్, రవికుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ ముస్తఫ్** W/o **ఆదాం సాహెబ్**, వయస్సు :36సం॥లు, **వృత్తి**:గృహిణి, **నివాసం** : ఇ.నెం.2-49, నూతన్‌కల్ గ్రామం, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా తల్లాడ రెవిన్యూ మండల పరిధిలోని, నూతనకల్ గ్రామపంచాయితీ ఏరియాలోని రెవిన్యూ రికార్డు దాఖలా విస్తీర్ణము : 483.8 చ॥గజములు స్థలము లేదా 404.51 చ॥మీటర్లు, **డాక్యుమెంట్ నెం. : 1513/2024**, నివేశన స్థలము మరియు దానిలో గల ఇంటి నెం.4-102/2/1 (Assessment No. 635) నెంబరు గల రేకుల ఇల్లు వైశాల్యం : 252 చ॥అ॥ గల స్థిరాస్థినకు హద్దులు : **తూర్పు** : నాస్వంత స్థలము, **పడమర** : నా స్వంత స్థలము, **ఉత్తరం** : చెరుకూరి రమేష్ గారి స్థలము, **దక్షిణము** : దారి

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ట్రాలీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ సమావేశం

సత్తుపల్లి, సెప్టెంబర్ 22: సత్తుపల్లి పట్టణ ట్రాలీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ సమావేశం ఆదివారం వేంసూరు రోడ్డులోని మిట్టాంజనేయస్వామి ఆలయ ఆవరణలో నిర్వహించారు. సమావేశంలో మాజీఅధ్యక్షుడు బానోత్ నందునాయక్ మాట్లాడుతూ ట్రాలీ ఆటో యూనియన్ సమస్యల పరిష్కారానికి త్వరలోనే కార్యచరణ తీసుకుంటామన్నారు. సమావేశంలో గోనె శ్రీనివాసరావు, లాల్‌అహ్మద్, ఖలీల్, రాఘవ, మల్లేష్, రమేష్, పుల్లారావు, శివ, శ్రీను, మారేష్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K.
9160900024 / 9640400073.
NT-331774-All

BUSINESS OFFER

★ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆరు గ్యారంటీ హామీలు అమలుచేయాలి

బోనకల్లు: మాట్లాడుతున్న చింతలచెరువు కోటేశ్వరరావు

బోనకల్లు, సెప్టెంబర్ 21: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారేంటీల హామీని ఇప్పటికి నెరవేర్చలేదని, వెంటనే నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతలచెరువు కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం బోనకల్లులోని తెల్లాకుల శ్రీనివాస్ ఇంటిలో జరిగిన సీపీఎం గ్రామమహాసభలో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వకుండా రుణమాఫీకి కార్డు ప్రామాణికం పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతుందని, ఇది దేశానికి ప్రమాదకరమన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, నాయకులు బిలాల విశ్వనాథం, భూక్యా జాలు, తెల్లాకుల శ్రీనివాసరావు, రజిని, గుగులోతు పంతునాయక్, బంధం శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాసరావు, పిల్లలమర్రి అప్పారావు, కిలారు సురేష్, కూచిపూడి మురళీ, నూతన కార్యదర్శి ఉప్పల శ్రీను పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించాలి

కొణిజర్ల, సెప్టెంబర్ 22: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్యా వీరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ధరావత్ నంద్యానాయక్ అధ్యక్షతన జరిగిన సీపీఎం లక్ష్మీపురం గ్రామ మహాసభలో ఆయన మాట్లాడారు. తొలుత పార్టీ పతాకాన్ని జట్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భూక్యా వీరభద్రం, తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ సీపీఎం పోరాట ఫలితంగా ఈ ప్రాంతం భూసమస్యలు పరిష్కారమయ్యాయని, పేదలకు ఇల్లు, స్థలాలు సాధించామని అన్నారు. అనంతరం నూతన కార్యదర్శిగా కావూరి సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు చింతపల్లి ప్రసాద్, బానోత్ హరిచంద్, జట్ల రవికుమార్, జట్ల ఆనందరావు, గోంగూర కనకయ్య, చింతపల్లి మోసయ్య, ఎస్.కే.సైదా, ఎస్.కే.షరీఫ్, కొచ్చర్ల భిక్షం, పంచాక్షరి రామయ్య, కావూరి నాగమణి, చింతపల్లి నాగమణి, జూపూడి స్వప్న, గుగులోత్ కుమారి, బాణోతు శ్రీనివాసరావు, సంగెపు శేషయ్య పాల్గొన్నారు.

కార్పొరేట్లకు రాయితీలు, సామాన్యులపై భారాలు

సత్తుపల్లి/సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 22: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇచ్చి సామాన్య ప్రజలపై భారాలు మోపుతుందని సీపీఎం నాయకులు మోరంపూడి పాండురంగారావు, రావూల రాజాబాబు అన్నారు. ఆదివారం సీపీఎం పట్టణ కమిటీ జనరల్ శాఖ మహాసభ రాయల రామారావు ఇంటి వద్ద నిర్వహించారు. తొలుత పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యులపై భారం మోపే విధంగా వంట గ్యాస్, నూనె, నిత్యవసర ధరలను నియంత్రణ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కార్పొరేట్లకు కోట్లాది రూపాయలు రాయితీ ఇస్తూ సామాన్యులపై భారాలు మోపడం తగదన్నారు. అనంతరం గ్రామ కార్యదర్శిగా మోరంపూడి వెంకట్రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కొలికపోగు సర్వేశ్వరరావు, రాయల రామారావు, రవి, పాకాలపాటి మల్లికార్జున్, చావా రమేష్ పాల్గొన్నారు.

ఎంబీఏలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 22: నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 99122 63863 సెల్ నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

వైరాటౌన్, సెప్టెంబర్ 22: వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైరాకు చెందిన నిరుపేద విద్యార్థినికి గద్వాల రత్నమాల ఉన్నత చదువుల నిమిత్తం రూ.10వేలను ఫస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అందజేశారు. ఆదివారం ఎంకె టవర్స్‌లో జరిగిన కార్యక్రమంలో మురళీకృష్ణ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేక చదువుకోవాలని ఆకాంక్షతో ఉన్న పేద విద్యార్థులను ఆదుకోవడంలో లయన్స్ క్లబ్ ఎల్లవేళలా ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్‌దాస్, జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్ బాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏ బకాయిలు చెల్లించాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 22: ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి అలసత్వం తగదని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు, నాగేశ్వరరావు అన్నారు. నగరంలోని కార్యాలయంలో ఆదివారం జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. పెండింగ్ డీఏలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే రెండు డీఏలను ప్రకటిస్తామని, ఆరు నెలల్లో మెరుగైన పీఆర్‌సీ ప్రకటిస్తామని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తామని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీల అమలును పట్టించుకోవడం లేదని విమర్శించారు. వీటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

లడ్డూ వివాదంపై సీబీఐతో విచారణ జరిపించాలి

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 22: శ్రీవెంకటేశ్వర స్వామి లడ్డూప్రసాదం తయారీలో జంతు కొవ్వు నూనె కలిసిందని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పడం హిందూ సమాజం నివ్వెర పోయేలా చేసిందని, దానిపై వెంటనే సీబీఐ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. ఆదివారం సత్తుపల్లిలో విలేకరులతో మాట్లాడారు. పాలకమండలిలో చైర్మన్ నుంచి బోర్డు సభ్యుల వరకు రాజకీయ పార్టీలకు సంబంధించిన వ్యక్తులను కాకుండా సనాతన ధర్మాన్ని గౌరవించే వ్యక్తులతో కూడిన పాలకమండలి ఏర్పాటు చేయాలన్నారు. అన్యమతస్తులను టీటీడీకి దూరంగా ఉంచాలని కోరారు. సమావేశంలో నాయకులు వీరంరాజు, సుదర్శన్, మిశ్రా నాయుడు, రాఘవులు, ఆచంటి నాగస్వామి, పాలకొల్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏచూరి మరణం దేశ రాజకీయాలకే తీరని లోటు

మధిర: మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజు,

వైరాటౌన్: ఏచూరి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

మధిర, సెప్టెంబర్ 21: సీతారాం ఏచూరి మరణం కమ్యునిస్టు ఉద్యమాలకే కాదు దేశ రాజకీయాలకు తీరని లోటని జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ స్థానిక టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్, సీపీఎం, టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవితమే కాదు, దేహాన్ని సైతం దేశానికే అర్పించిన ఆదర్శనేత సీతారాం ఏచూరి అన్నారు. దేశం కోసం జీవితంతో పాటు దేహాన్ని ఇచ్చేసిన దిశాలీ అని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కలిగిస్తున్న సమయం వచ్చినప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ విధానాలకు కూడా విభేదించి ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీకి సైతం భయపడని వ్యక్తి ఏచూరి అని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, సీపీఐ నాయకులు బెజవాడ రవిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంపల్లి కిషోర్, మధిర మండల సీపీఎం కార్యదర్శి మందా సైదులు, నాయకులు శీలం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనం ఆచరణకు దిక్సూచి ఏచూరి

వైరాటౌన్, సెప్టెంబర్ 22: అధ్యయనం ఆచరణకు దిక్సూచిగా సీతారాం ఏచూరి జీవితం భావితరాలకు మార్గదర్శకమని వైరా స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు పారుపల్లి చంద్రశేఖర్‌బాబు, స్టడీ సర్కిల్ కన్వీనర్ బొంతు సమత అన్నారు. ఆదివారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో వైరా స్టడీ సర్కిల్ సభ్యులు సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ విద్యార్థిగా జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ఏచూరి మరణం వరకు అధ్యయనంలో అగ్రశ్రేణి విద్యార్థిగా నిలిచిన యోధుడు అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బొంతు రాంబాబు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, నారి కొండ అమరేంద్ర, వడ్లమూడి మధు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా ఇంటింటి సర్వే

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వేంసూరు, సెప్టెంబర్ 22: అర్హులైన ప్రతిఓటరును నమోదు చేయాలని, అనర్హులనుతొలగించాలని, మార్పులు, చేర్పులు సక్రమంగా జరగాలనే కృత నిశ్చయంతో జిల్లా కలెక్టర్ ఓటరు జాబితా సర్వేను ఇంటింటికి వెళ్లి చేయాలని పిలుపునివ్వగా స్థానిక అధికారులు తూతూమంత్రంగా సర్వే చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి ఆరోపించారు. ఆదివారం మండలంలోని మర్లపాడు గ్రామంలో బీఆర్ఎస్ నేత తోట శ్రీనివాసరెడ్డి నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తమ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నోటీసు బోర్డులో ఓటరు జాబితా లిస్ట్ పొందుపర్చలేదని, ఈ విషయమై ఎంపీవోను అడుగగా చూస్తామన్నారన్నారు. ఇంటింటికి తిరిగి చేయాల్సిన ఓటరు జాబితా సర్వేను ఒకే చోట కాంగ్రెస్ నేతల వద్ద కుర్చొని మార్పులు చేస్తున్నారని, ఓటరు జాబితాసర్వే కాంగ్రెస్ సర్వేలా మారిందన్నారు. దీనిపై ఎంపీడీవో, ఎంపీవోలు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, లచ్చన్నగూడెం సహకార సంఘం అధ్యక్షుడు గండ్ర సోమిరెడ్డి, నాయకులు గొర్ల ప్రభాకర్‌రెడ్డి, యర్రా రమేష్ మారాజు సురేష్, దొడ్డా వెంకటకృష్ణారావు, దూబా శ్రీనివాసరెడ్డి, పుచ్చకాయల శంకర్‌రెడ్డి, నూనె హరిబాబు, కుక్కపల్లి సుధాకర్, రాయల సత్యనారాయణ, జాబిశెట్టి కోటేశ్వరరావు, పదిలం సాయిబాబు, జంజునూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

సేవాసమితి ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ

మధిర: నిత్యవసర వస్తువులు అందజేస్తున్న సేవాసమితి సభ్యులు, ఖమ్మం రూరల్‌లో గిరిజన నాయకులు

మధిర, సెప్టెంబర్ 21: సేవాసమితి ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర వస్తువులను దాతలు సహకారంతో పట్టణంలోని అభిరామ్ టవర్స్‌లో ఆదివారం అందజేశారు. పట్టణంలో కొద్దిరోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి పలుప్రాంతాల్లో ప్రజలు వరదప్రభావంతో నిరాశ్రయులైన వారికి దాతల సహకారంతో మధిర సేవాసమితి అధ్యక్షుడు పల్లపోతుల ప్రసాదరావు సహాయ సహకారాలతో నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మువ్వా రామకృష్ణ, కోమటిడి శ్రీనివాసరావు, వేముల నవీన్‌కుమార్, షేక్ జహంగీర్, బాహాటం వనజ, కపిలవాయి జగన్మోహన్‌రావు, కోమటి సుధాకర్‌రావు, దొడ్డ వెంకటనారాయణ, సగ్గల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సమఖ్య ఆధ్వర్యంలో..

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 22: సీపీఐ అనుభంద సంఘం గిరిజన సమఖ్య ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని వాల్యతండా ఆకేరు బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అజ్మీర రామ్మూర్తి, జగన్నాథం, రామ్మూర్తి, మర్రి లాలయ్య, నాగేశ్వరరావు, లక్ష్మణస్వామి, హరిబాబు, వెంకన్న, జనార్ధన్, ప్రసాద్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు హైదరాబాద్‌లో రేషన్ డీలర్ల మహాసభ

రఘునాథపాలెం, సెప్టెంబర్ 22: తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ పటాన్‌చెరులో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు రేషన్ డీలర్ల అసోసియేషన్ ఖమ్మం అర్బన్ అధ్యక్షుడ షేక్ ఇబ్రహీం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ డీలర్లకు రూ.10 వేల గౌరవ వేతనం అందించాలని, క్వింటాకు రూ.300 కమీషన్ ఇవ్వాలనే డిమాండ్‌తో ఈ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ పరిధిలోని రేషన్ డీలర్లు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

'తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చొద్దు'

పెనుబల్లి, సెప్టెంబర్ 22: శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విద్యాలయం పేరు మార్చాలన్న నిర్ణయాన్ని విరమించుకోవాలని పెనుబల్లి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పసుమర్తి విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం, ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పేరును తొలగించడమంటే.. తెలుగు జాతిని అవమానించినట్లేనని అన్నారు. అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు బదులుగా సురవరం ప్రతాపరెడ్డిపేరు పెట్టాలని కమ్యూనిస్టు పార్టీ కోరికను మొన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పేరుమార్పుకు ఆమోదం తెలపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు యథాతథంగా ఉంచాలని కోరారు.

అధ్యాపకుల సంఘం అధ్యక్షురాలిగా ప్రమీల

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 22: ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలిగా డి.ప్రమీల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలోని నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీ ఎన్నికైంది. కార్యదర్శిగా నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా కిరణ్, ఉపాధ్యక్షుడిగా జయప్రకాష్, కోశాధికారిగా లలితమ్మ, మహిళా కార్యదర్శిగా చంద్రకళ ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వై.అనిత, వరప్రసాద్, రామయ్య ఎంపికయ్యారు. ఎన్నికల అధికారులుగా వాసిరెడ్డి శ్రీనివాస్, కెఎస్.రామారావు వ్యవహరించారు.

జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు బోనకల్లు క్రీడాకారులు

బోనకల్లు, సెప్టెంబర్ 22: ఈ నెల 14, 15 తేదీల్లో కేపీహెచ్‌బీ గ్రౌండ్ హైదరాబాద్‌లో జరిగిన 43వ రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ఖమ్మం జిల్లా బాలికల జట్టు ద్వితీయస్థానం సాధించింది. వీరిలో టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ మధిర(బోనకల్లు) క్రీడాకారులు 8 మంది పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన కే.మధులత ఇప్పటికే మూడుసార్లు సబ్‌జూనియర్, సీనియర్ జూనియర్ విభాగాల్లో జాతీయ పోటీల్లో పాల్గొంది. ప్రస్తుతం టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుకుంది. కే ఆకాంక్ష పలుమార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంది. ఆకాంక్ష టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ 9వ తరగతి చదువుతున్నారు. వీరిద్దరు కూడా హర్యానాలోని రూట్‌కిలో ఈ నెల 25 నుంచి 28 వరకు జరిగే 43వ జాతీయ పోటీల్లో పాల్గొంటారు. వీరి ఎంపిక పట్ల అసోసిసియేషన్ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, అధ్యక్షుడు వీ సురేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు టీ రామచంద్రరావు, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ప్రిన్సిపాల్ పద్మావతి, అధ్యాపక బృందం, పీఈటీ సంధ్యారాణి, పీడీ కోచ్ ఎ లింగయ్య అభినందించారు.

రూ.68,500 పలికిన గణేశ